# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శనివారం 13 ఏప్రిల్ 2024 పేజీలు 8


## దేవుడి పేరుతో... పిఎం మోదీ రాజకీయం

- 400 సీట్లు సాధిస్తుందని ప్రజల్లో భ్రమలు
- గ్రౌండ్ లెవెల్ లో పడిపోయిన బిజెపి గ్రాఫ్
- ఎంపీ ఎన్నికలతో బిజెపి పూర్తిగా పతనం
- అభ్యర్థి నీలం మధును
- భారీ మెజార్టీతో గెలిపించాలి




వివరాలు 5లో


## నూతన ఓటర్లుగా నమోదు గడువు 14 వరకే

**జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; 18 సంవత్సారాలు నిండిన ప్రతీ ఒక్కరు ఈ నెల 14వ తేది లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేది వరకు ఓటరుగా నమోదు కు ఇంకా రెండు రోజులే సమయం ఉన్నందున అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 1 వ తేది వరకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకుల ఫారం -6 ను,నింపి సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు కొత్తగా ఓటర్ నమోదు కొరకు ఇవ్వాల్సిందిగా ,


వివరాలు 2లో


## పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం

**హాజరైన బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు**




వివరాలు 2లో


# బీసీ బిడ్డ నీలం మధును గెలిపించండి

- అవినీతి సొమ్ముతో గెలవాలని చూస్తున్నారు
- బి ఆర్ ఎస్ కు ఓటు అడిగే నైతిక హక్కు లేదు
- 14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం
- నీలం మదులు గెలిపించి రాహుల్ గాంధీకి కానుకగా ఇవ్వాలి

**దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ**

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే బిజెపి కి తాకట్టు పెడతాడని దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు




వివరాలు 2లో


## కాంగ్రెస్ బిఆర్ఎస్‌లను నమ్మేస్థితిలో ప్రజలు లేరు.

- దేశం లోనే మోడీ ప్రధాని కావాలని కోరుకుంటుంది.
- వరి వేస్తే ఉరి అన్న బి ఆర్ ఎస్ అభ్యర్థికి ఓటు ఎందుకు వేయాలి.
- నీ బిడ్డగా ఆశీర్వదించి ఎంపీగా గెలిపించండి.
- బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు.






వివరాలు 2లో


## బిజెపితోనే... దేశాభివృద్ధి సాధ్యం

**జహీరాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్**




వివరాలు 8లో

# బీసీ బిడ్డ నీలం మధును గెలిపించండి

దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ



మొదటిపేజీ తరువాయి...

ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సమావేశానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపీ స్థానాల్లో 14 ఎంపీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు మెదక్ పార్లమెంటు స్థానంలో బీసీ బిడ్డ నీల మధు ముదిరాజులు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపీ అభ్యర్థిగా పోటీలో నిలిపినందున ఈ ప్రాంతంలోని బీసీలు ఇకపై నీలం మధును ముదిరాజులు గెలిపించాలన్నారు బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేస్తే బిజెపి పార్టీకి ఓటు వేసినట్లేనన్నారు మెదక్ పార్లమెంటు నియోజకవర్గంలో అసెంబ్లీ స్థానాల్లో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆరు స్థానాల్లో టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఉన్నారని ఒక్క స్థానంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఉన్నందున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నీలం మధును గెలిపిస్తే ఏడు నియోజకవర్గాల్లో అభివృద్ధిని చేసి చూపిస్తాడని అన్నారు టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలుపరచలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిందని అన్నారు అనంతరం ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనను ప్రజలు ఎంపీగా గెలిపిస్తే పార్లమెంటులో చర్చించి అధిక నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు మెదక్ ఎంపీ స్థానం నుంచి కాంగ్రెస్ అధినేత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ గెలుపొంది ప్రధానమంత్రి అయినా ఎంపీ స్థానం నుంచి తను ఎంపీగా నిలబడి అవకాశం దక్కడం నా పూర్వజన్మ సుకృతమని అన్నారు బీసీ బిడ్డనైన తనను అందరూ ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో మెదక్ ఎంపీగా గెలిపించాలని అయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకు లు మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నిర్మల జయప్రకాశ్ రెడ్డి అంజనేయులు గౌడ్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మెదక్ పార్లమెంట్ మహిళా ఇన్చార్జి సుజాత నాయకులు సువాసిని రెడ్డి కరుణాకర్ రవీందర్ రెడ్డి శ్రీనివాస్ గుప్తా శ్రీనివాస్ గౌడ్ నవీన్ గుప్తా మల్లేశం మణిదీప్ అశోక్ రిజ్వాన్ హంసి బాయ్ మండల అధ్యక్షులు మల్లేశం నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ రెడ్డిపల్లి ఉప సర్పంచ్ అశోక్ గౌడ్ రుస్తుంపేట అశోక్ సుధీర్ రెడ్డి రామా గౌడ్ ఈ కార్యక్రమంలో వివిధ మండలాలు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం

హాజరైన బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు







మొదటిపేజీ తరువాయి...

రామయంపేట మేజర్ న్యూస్ :ముగ్గురమ్మల మూలపుటమ్మ కొలిచిన వారికి కొంగు బంగారం వరాలిచ్చే తల్లి పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన ముదిరాజ్ కులస్తులు. మండల కేంద్రంలో శుక్రవారం రోజున పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలంతా ఎలాంటి ఇబ్బందులు పడకుండా పెద్దమ్మ తల్లి కాపాడాలని తెలిపారు. అనంతరం సాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని లక్ష్మి ప్రతీక కూచిపూడి నాట్యం చేసి మన సాంస్కృతిని తెలియపరిచింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పంజా బాబు, మహేందర్ జాల పోచయ్య, జిపి స్వామి, గేరుగంటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బిఆర్ఎస్‌లను నమ్మేస్థితిలో ప్రజలు లేరు.





మొదటిపేజీ తరువాయి...

రామయంపేట మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, బిఆర్ఎస్ పార్టీని నమ్మే స్థితిలో ప్రజలు లేరని బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం ఆయన రామాయంపేటలో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో దోచుకుందని వారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తే మొండి పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పైన గడుస్తున్న పరిపాలన మీద దృష్టి పెట్టకుండా ఆ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు సొంత పనుల పైనే దృష్టి పెట్టడం జరుగుతుందని ఆరోపించారు. నేడు యావత్ తెలంగాణ తోపాటు దేశం మొత్తం ప్రధానమంత్రి మోడీ మూడోసారి అధికారంలోకి రావాలని వేయికళ్లతో ఎదురుచూస్తుందని అన్నారు. వరి వేస్తే వురే దిక్కు అన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి ఎందుకు ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి విషయంలో రామయంపేటకు తీవ్ర అన్యాయం చేశారని ఇందులో మాజీమంత్రి హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పాత్ర ఉందని ఆరోపించారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కటి కూడా ప్రజలకు ఉపయోగపడే పని చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో కాశి నుండి కన్యాకుమారి వరకు ఇక్కడ చూసిన నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలన్న అవినీతి రహితంగా పాలన జరగాలన్న మోడీ తోనే సాధ్యమని అయన పేర్కొన్నారు. మీ బిడ్డగా ఆదరించి ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్ పరిధిలోని అన్ని గ్రామాలను సమానంగా అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ నిజాంపేట జడ్పిటిసి సభ్యుడు పంజా విజయ్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్. జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి బిజెపి పట్టణ అధ్యక్షుడు భాను ప్రసాద్. శంకర్ గౌడ్. రాగి రాములు దయానంద రెడ్డి దిలీప్ కుమార్ చింతల శేఖర్. వెలుముల సిద్ధరాములు నవత్ రాజు నరేందర్ చారి వెల్మల రమేష్. తో పాటు తదితరులు పాల్గొన్నారు

## నూతన ఓటర్లుగా నమోదు గడువు 14 వరకే



మొదటిపేజీ తరువాయి...

అంతేకాకుండా ఆన్లైన్ దరఖాస్తు యాప్ లో అధార్ కార్డు లేదా ఎస్ ఎస్ సి మార్కు మెమో ఆధారంగా కొత్త ఓటర్ల కొరకు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ జరగబోవు పార్లమెంట్ ఎన్నికలలో తప్పకుండా పాల్గొని తమ ఓటును తమ కుటుంబ సభ్యులు ఓటును వినియోగించుకోవాలని తెలిపారు.నూతన ఓటర్లు గా జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని , ప్రతి ఒక్కరూ భాద్యతగా, నిజాయితీగా, నిర్భయంగా ఓటు వేయాలని, పోలింగ్ శాతన్ని పెంచాలని కోరారు. ఓటరు జాబితా లో ఓటు ఉన్నది లేనిది పరిశీలించుకొని , లేని పక్షంలో ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారు, ఇప్పటి వరకు ఓటరుగా నమోదు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# భారతదేశంలో వృద్ధిని సాధించిన ఏకైక ట్రాక్టర్ సోనాలికా



హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశపు నెం.1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ నూతన ఆవిష్కరణల నిబద్ధతను ప్రోత్సహిస్తూ, రైతు కేంద్రీకృాఎత విధానాన్ని అందివుచ్చుకోవడం ద్వారా తన సమగ్ర ఆర్థిక సంవత్సరం 24 ప్రయాణాన్ని ముగించింది 2024 ఆర్థిక సంవత్సరంలో దేశీయ మార్కెట్లో వృాఎద్ధి చెందిన ఏకైక ట్రాక్టర్ బ్రాండ్గా అవతరించడంతో పాటు మొత్తం వార్షిక మార్కెట్ వాటా 15.3 శాతం (ఎస్.టి.) సాధించడం పట్ల కంపెనీ ఉత్సాహంగా ఉంది. సెన్సేషనల్ పెర్ఫామెన్స్ సోనాలికా ఇండస్ట్రీ పర్ఫామెన్స్ కంటే మెరుగ్గా పెర్ఫార్మన్స్ చేసింది. సోనాలికా వద్ద తాజా గరిష్ట స్థాయిలో భారతదేశం నుండి ట్రాక్టర్ ఎగుమతి చేసే కంపెనీలలో 2024 ఆర్థిక సంవత్సరంలో 34.4 శాతం ఎగుమతుల మార్కెట్ వాటా (ఎస్.టి.) ఉంది. ఇది మార్కెట్ వాటాలో 6.2శాతం పర్సంటైల్ పాయింట్ (ఎస్.టి.) మార్పును కలిగి ఉంది మరియు తదుపరి బ్రాండ్తో గణనీయమైన అంతరంతో భారతదేశం యొక్క నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతిదారుగా కంపెనీ స్థానాన్ని పెంచుతుంది. సంవత్సరం పొడవునా, సోనాలికా యొక్క డిమాండ్ పరిస్థితులను నావిగేట్ చేస్తూనే ఉంది మరియు దాని అవుట్ ఆఫ్ ది బాక్స్ విధానాన్ని ఉపయోగించు కుంటూనే ఉంది హోషియార్ పూర్ లో రెండు కొత్త ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి రూ. 1300 కోట్ల పెట్టుబడి ప్రణాళికను ఆవిష్కరించడం ద్వారా, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాక్టర్ ప్లాంట్ ను కలిగి ఉన్న సోనాలికా స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఐటీఎల్ గ్లోబల్ పార్ట్నర్స్ సమ్మిట్ (జీపీఎస్ 200)'లో అంతర్జాతీయ మార్కెట్ల కోసం రూపొందించిన ఎస్వీ సిరీస్ ఎలక్ట్రిక్ ట్రాక్టర్లతో సహా 5 కొత్త ట్రాక్టర్లను విడుదల చేయడం ప్రీమియం టైగర్ సిరీస్ కింద 10 కొత్త మోడళ్ల అతిపెద్ద ట్రాక్టర్ శ్రేణిని 40-75 హెచ్పిలో విడుదల చేయడం సికిందర్ డిఎల్ఎక్స్ డిఐ 60 టార్క్ ప్లస్ ను దాని కేటగిరీలో అతిపెద్ద ఇంజన్ మరియు దేశవ్యాప్తంగా పరిశ్రమ యొక్క మొదటి ధరతో లాంచ్ చేయడం దాని ట్రాక్టర్ రేంజ్ అంతటా 5 సంవత్సరాల ట్రాక్టర్ వారంటీని ప్రవేశపెట్టడం అన్ని రకాల వ్యవసాయ పరిష్కారాలను అందించడం ద్వారా పూర్తిగా యాంత్రిక వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను స్థాపించే దిశగా సాగుతున్న సోనాలికా 2024 ఆర్థిక సంవత్సరం అంతటా తన హెవీ-డ్యూటీ ట్రాక్టర్లు మరియు అధునాతన పనిముట్లతో అట్టడుగు స్థాయిలో రైతులతో కంపెనీ యొక్క సమన్వయాన్ని ప్రదర్శిస్తుంది. ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, 2024 ఆర్థిక సంవత్సరం 15.3శాతం వార్షిక మార్కెట్ వాటాతో మా ప్రయాణాన్ని ముగించినందుకు మేము సంతోషిస్తున్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాక్టర్ మార్కెట్ అయిన భారతదేశంలో వృాఎద్ధి చెందుతున్న ఏకైక ట్రాక్టర్ బ్రాండ్ గా అవతరించినందుకు మరియు పరిశ్రమ పనితీరును కూడా అధిగమించినందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ సాంకేతిక ఆవిష్కరణలు చాలావరకు 'మేడ్ ఇన్ ఇండియా' కాబట్టి, అవి మంచి భవిష్యత్తు కోసం సిద్ధం కావడానికి కూడా మాకు సహాయపడుతున్నాయి.

# పట్నం సునీతమహేందర్‌రెడ్డికి ఓటు వేద్దాం

## మాల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం

## ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐనాల వినయ్ పటేల్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రజా సంక్షేమం కోసం, దేశ అభ్యున్నతి కోసం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఐనాల వినయ్ పటేల్ సూచించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ - మాల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్ఎస్‌యుఐ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లతో కలిసి ఐనాల వినయ్ పటేల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వినయ్ పటేల్ మాట్లాడుతూ మాల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో గతంలో ఏవిధంగా రే వంత్‌రెడ్డిని గెలిపించుకున్నామో అంతకు పైగా మెజారిటీతో మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బూత్ లెవల్ స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందించే అభివృద్ధి పథకాలను వివరిస్తు పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని సూచించారు.

# గన్ ఫౌండ్రిలో నిర్మిస్తున్న 42 అంతస్తుల భవనంపై చర్యలు తీసుకోవాలి

## అవినీతి నిర్మూలన ధర్మ యుద్ధ సంఘం నేతల డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గన్ ఫౌండ్రీ లో నిర్మిస్తున్న 42 అంతస్తుల హై రేంజ్ బిల్డింగ్ నిర్మాణాన్ని జిహెచ్ఎంసి అధికారులు నిలుపుదల చేయాలని అవినీతి నిర్మూలన ధర్మ యుద్ధ సంఘం అధ్యక్షులు బి శివకాంత్, ప్రధాన కార్యదర్శి ఎం వురుషోత్తలు డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో సంఘం ఉపాధ్యక్షులు జి విజయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎం రాజేష్ ,మీడియా సెక్రెటరీ మల్లికార్జున్ రావులతో కలిసి వారు మాట్లాడారు... రెసిడెన్షియల్ జోన్ లో 42 అంతస్తుల భవనాన్ని నిర్మిస్తే భవిష్యత్తులో జరగబోయే ప్రమాదాలకు ప్రజలు బాధ్యులవుతారని అన్నారు. ఇటువంటి హై రేంజ్ బిల్డింగులను నగరానికి వెలుపల నిర్మించేందుకు జిహెచ్ఎంసి అనుమతులు ఇవ్వాలి తప్ప, నగరం నడిబొడ్డున నిర్మించేందుకు ఎలా అనుమతి లభించిందని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని అధికారులు అవినీతి, అవకతవకలకు లోబడి ఒకటున్నర ఎకరాలలో ఈ బహులాంతస్తుల భవనానికి అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పటికే నిర్మించిన ఇరవై అంతస్తులతో భవనం ఆకాశాన్ని తాకుతుంటే ,మరో 22 అంతస్తులను నిర్మిస్తే ఈ ప్రాంత పరిస్థితి ఏమిటో అధికారులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. తాము జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంలలో ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారుల నుంచి సరైన స్పందన రావటం లేదని వాపోయారు. ఈ భవన నిర్మాణం వెనక పెద్దల హస్తం ఉన్నట్లుగా అధికారులే చెప్పడం తమను విస్మయానికి గురి చేసిందని చెప్పారు. ఈ బహుళ అంతస్తుల భవంతిని నిర్మిస్తున్న మీనాక్షి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పై తాము కోర్టుకు వెళతామని వెల్లడించారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు ఈ భవన నిర్మాణ పనులను ఆపాలని ,లేకుంటే ఈ ప్రాంత ప్రజలు ప్రమాదంలో చిక్కుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నగరంలో నీ ఏఎస్ రావు నగర్ ఎల్బీనగర్, అబిడ్స్ వంటి ప్రాంతాలలో జిహెచ్ఎంసి ,టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో అనుమతులు లేని అనేక భవనాలు నిర్మిస్తున్నారని చెప్పారు. వీటిపై జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోవాలని లేకుంటే తమ సంఘం ఆధ్వర్యంలో కోర్టుకు వెళ్తామని హెచ్చరికలు జారీ చేశారు.

## బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడిని సత్కరించిన కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా ప్రసిడెంట్‌గా నియమితులైన ఆనంద్‌గౌడ్‌ను అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం సత్కరించారు. శుక్రవారం నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆనంద్‌గౌడ్‌ను జగన్నాదం నాయకత్వంలో కలిసిన విశ్వకర్మ నాయకులు ఆనంద్‌గౌడ్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి పార్టీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు పెద్ద పీట వేసిందని, 5 సీట్లు కెటాయించి బిజెపి బిసి పక్ష పాతిగా నిరూపించుకుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ కేవలం అగ్రవర్ణ నాయకులకే పట్టం గడుతు బిసిల పట్ల చిన్న చూపు చూస్తుందని ఈ సందర్భంగా జగన్నాదం అభిప్రాయం వ్యక్తం చేశారు.

# వంశ పారంపర్య కంటి వ్యాధులపై కేంద్రీకరణ

## ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ అవగాహనా ప్రచారం

**వంశపారంపర్య కంటి వ్యాధులు (హెరిడిటరీ ఐ డీజీసెస్ - హెచ్ఈడి) రక్తసంబంధీకులలో వివాహాలు, అంటే దగ్గరి బంధువుల మధ్య, దగ్గరి సంబంధాలున్న సమాజంలో వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో ఒక గణనీయమైన ఆరోగ్య సమస్యగా ఉన్నది. అటువంటి కేసులలో హెచ్ఈడి సంబంధిత జన్యు మార్పులను సంక్రమింపజేసే ప్రమాదం ఎక్కువగా ఉండవచ్చు.**

హైదరాబాద్, ఏప్రిల్ 2024: వంశపారంపర్య కంటి వ్యాధులు (హెరిడిటరీ ఐ డీజీసెస్ - హెచ్ఈడి) పేరు సూచిస్తున్నట్లుగా తల్లితండ్రులనుంచి వారి పిల్లలకు సంక్రమించే జన్యుపర సమస్యలు. ఈ వ్యాధులు రెటీనా, కార్నియా, లెన్స్, మరియు కంటి నరంతో సహా వివిధ కంటి భాగాలను ప్రభావితం చేస్తాయి. హెచ్ఈడి బలహీనమైన దృాఎష్టి, కంటిలో పెరిగిన ఒత్తిడి, లేదా పగలు లేదా రాత్రి సమయాలలో చూడటంలో ఇబ్బందికి దారితీయగల కంటి సమస్యలను ఆవరిస్తుంది. హెచ్ఐడి ఉదాహరణలలో పుట్టుకతో వచ్చే కార్నియా సంబంధిత పారదర్శకతలు కూడా ఉంటాయి. ఇందులో పిల్లలు కార్నియల్ మచ్చలు, జన్మసిద్ధ శుక్లాలు, జన్మసిద్ధ గ్లకోమా, మరియు రెటినిటిస్ పిగ్మెంటోసాతో పుడతారు. చికిత్స చేయకుండా వదిలేస్తే, ఈ సమస్యలు వ్యక్తి జీవన నాణ్యతను ప్రభావితం చేయగలవు, అంధత్వానికి కూడా దారితీయగలవు. తీవ్రతలో మరియు పురోగతిలో వంశపారంపర్య కంటి వ్యాధులు (హెచ్ఈడి) మారుతూ ఉండవచ్చు. ఈ సమస్యలను నిర్వహించడంలో మరియు దృాఎష్టిని పరిరక్షించడంలో త్వరిత గుర్తింపు, చికిత్స, మరియు మార్గనిర్దేశం చాలా కీలకం. వారికి రాగల ప్రమాదాన్ని అంచనా వేయడానికి మరియు వారి కంటి ఆరోగ్యంగురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి కుటుంబ చరిత్రలో హెచ్ఈడి ఉన్న వ్యక్తులకు జన్యుపర సలహా సంప్రదింపులు సూచిం చబడవచ్చు. అదనంగా, భవిష్యత్తులో గర్భ ,దారణలద్వారా వ్యాధి వచ్చే ప్రమా దాన్నిగు రించి తల్లితండ్రులకు ఉండే ఆందోళనలను పరిష్కరించడంలో జన్యుపర



సలహా సంప్రదింపులు సహాయపడతాయి. రక్తసంబంధీకులలో వివాహాలు సాధారణంగా జరిగే ప్రాంతాలలో, హెచ్ఈడి సంబంధిత జన్యుపర లోపాలు సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉండవచ్చు. ఇది హెచ్ఈడిగురించి అవగాహన పెంచడం మరియు జీవితకాల పరిణామాలను తగ్గించడానికి త్వరితంగా గుర్తించే పద్ధతులను పాటించడం ప్రాధాన్యతను నొక్కిచెప్పున్నది.

# బిఆర్ఎస్‌ను వీడనున్న ఉద్యమ నాయకుడు కుంట్లూర్

## ఉద్యమ కాలం నుంచి పార్టీ కోసం పని చేసిన వెంకటేష్‌గౌడ్

## కుంట్లూర్ సేవలను గుర్తించని బిఆర్ఎస్ అధిష్టానం

## పార్టీ మారే యోచనలో కుంట్లూర్ వెంకటేష్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు ఉద్యమ కాలం నుంచి టీఆర్ఎస్ పార్టీలో పనిచేసి ఉద్యమ నాయకుడిగా హైదరాబాద్ నగరంలో పేరొందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుంట్లూర్ వెంకటేష్‌గౌడ్ పార్టీని వీడనున్నట్లు తెలిసింది. ఉద్యమ నాయకుడుగా గత 15 సంవత్సరాల క్రితమే తెలంగాణ రాష్ట్ర ఆటో కార్మికుల అసోసియేషన్. అధ్యక్షులుగా పని చేసిన కుంట్లూర్ వెంకటేష్‌గౌడ్ ఉద్యమ పార్టీ ఏ కార్యక్రమం కు పిలుపునిచ్చినా అభిమానులు, కార్యకర్తలు, కాలనీల వాసులతో కలిసి ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించే కుంట్లూర్ వెంకటేష్‌గౌడ్ అంటే కాలనీల వాసులు, ఉద్యమ నాయకులకు ఎంతో అభిమానం. అలాంటి ఉద్యమనాయకుల అభిమాన నాయకుడు పదవి లేక పోయినా టీఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం శ్రమించారు. అలాంటి నాయకుడికి పార్టీ అధికారంలోకి వచ్చినా కూడా తగిన గుర్తింపు లేక పోవడం మూలంగా అసహనానికి గురైనట్లు తెలుస్తుంది. అందులో బాగంగానే రాబోయే రోజుల్లో ఉద్యమ పార్టీ బీఆర్ఎస్‌ను కుంట్లూర్ వెంకటేష్‌గౌడ్ వీడే అవకాశాలు ఉన్నాయని కుంట్లూర్ వెంకటేష్‌గౌడ్ అభిమానులు, పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా జీవించాలి..!

## హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎల్లబోయిన సాంబరాజు.




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా జీవించాలని హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎల్లబోయిన సాంబరాజు అన్నారు ఈనెల 6 నుండి 12 వరకు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటన మేరకు హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ పటాన్చెరు పరిసర గ్రామాల్లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని 7 ఏప్రిల్ పురస్కరించుకొని ఆరోగ్యం పై అవగాహన వారోత్సవాలను ఏషియన్ పెయింట్స్ పరిశ్రమ వారి సహకారంతో నిర్వహించడం జరిగింది అని అన్నారు. నా ఆరోగ్యం - నా హక్కు అనే ప్రధాన అంశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరానికి గాను ప్రకటించింది. దాన్ని దృష్టిలో పెట్టుకొని అందరికీ ఆరోగ్యం అందుబాటులో ఉండటానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రజలకు తెలియజేశామన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 70 ఏళ్ల క్రితమే ఆరోగ్యం అంటే ఏంటి ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా ఎలా పొందాలి అనే విషయాలను స్పష్టం చేసింది అని అన్నారు.వ్యాధి చికిత్స కంటే ముందు వ్యాధి నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలి అని పేర్కొన్నారు. ఆరోగ్యం అంటే కేవలం వ్యాధి లేకపోవటం మాత్రమే కాదు శారీరకంగా మానసికంగా సామాజికంగా స్వస్థతను కలిగి ఉండటం అని ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేసింది అని అన్నారు. ప్రజలకు కనీస అవసరాలను తీర్చుతూ, మెరుగైన జీవన ప్రమాణాలను కల్పిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ,అందరికీ సమాన స్థాయిలో ఆరోగ్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేలా మనందరం కృషి చేయాలని తెలిపారు. ఈ వారం రోజులు ఆరోగ్యం పై అవగాహన వారోత్సవాలను శివనగర్, రాళ్లకత్వ,ఊట్ల,భానూర్ , నందిగామ,వెలిమెల, రుద్రారం ఇంద్రకరణ్, ఇస్నాపూర్,ముత్తంగి, గౌతమ్ నగర్,బీరంగూడ, గొల్లబస్తీ,శాంతినగర్ కాలనీలలో నిర్వహించి దాదాపు 500 మందికి ఉచిత ఆరోగ్య సేవలను అందించటం తో పాటు బిపి,షుగర్ పరీక్షలను చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది అని సాంబరాజు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ తోట అర్జున్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి చర్యల ద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలో ప్రజలకు తెలియజేశారు. తాగునీటి ప్రాధాన్యత, పారిశుద్ధ్య నిర్వహణ, అంటూ వ్యాధులు సోకకుండా,వడదెబ్బ తగలకుండా ఎలాంటి సంరక్షణ చర్యలు తీసుకోవాలో తెలిపారు. వివిధ గ్రామాల ప్రజలు అబ్దుల్ జబ్బర్,రాజ,పోగు మైసమ్మ,,సంబరవీణ, పోచమ్మ,కళాధర్ రెడ్డి, కంతి దుర్గయ్య,రాధమ్మ, సువర్ణ,పటోళ్ల మాణిక్య రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. సంస్థ ప్రతినిధులు ఎండి అయాజుద్దీన్,శ్రీకాంత్ పాటిల్ డాక్టర్ అర్జున్ పాల్గొన్నారు.

# టిఎస్ఎస్పిడిసి ఎల్ కాంట్రాక్ట్ అసోసియేట్ అధ్యక్షులుగా ఆంజనేయులు ఎన్నిక



రామాయపేట మేజర్ న్యూస్ టిఎస్ ఎస్ పి డి సి ఎల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ తూప్రాన్ డివిజన్ నూతన కార్యవర్గ శుక్రవారం నాడు ఎన్నుకోవడం జరిగినది. నూతన అధ్యక్షులుగాపి. అంజనేయులు , ఉపాధ్యక్షులుగాపి. రాధా కృష్ణ, కార్యదర్శిగా కొండయ్య గారి వెంకటస్వామి , ట్రెజరర్ గా కే. నవీన్ గౌడ్ గారు. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ. విశ్వేశ్వరరావు గ మరియు జాయింట్ సెక్రెటరీ శ్రీ. అంజనేయులు పాల్గొనడం జరిగింది.

# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## డిసిసిబి చైర్మన్ దేవేందర్ రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించాలని గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స లయ లు ఎంతో ఉపయోగపడతాయని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల ప రి ది లో ని అం కి రె డ్డి ప ల్లి గ్రామంలో తాళ్ల పల్లి కావ్య కిరణ్ ఏర్పాటుచేసిన ప్రథమ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు గ్రామాల్లో ఉన్న పేద ప్రజలకు ఇలాంటి వైద్య సేవల వలన ఎంతో మేలు కలుగుతుందని ఆయన అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు రాత్రి పగలు అందుబాటులో ఉండటానికే ప్రథమ చికిత్స కేంద్రాలు ఎంతో దుహదపడతాయని ఆయన అన్నారు

# చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి



బెజ్జంకి,సూర్యన్యూస్: చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఇట్టిరెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం ఇట్టిరెడ్డి కాంతవ్వ (85)గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ నొప్పి భరించలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో గురువారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి రాత్రి అందదా11.30లకు మృతి చెందింది.మృతురాలి కుమారుడు బాల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు.

# కల్తీ కల్లు తయారు చేసినా అమ్మినా జైల్ కె ఎస్సై వెంకట్ రెడ్డి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఎవరైనా కల్తీ కల్లు లో అల్ఫాజోలం మరియు డైజోఫార్మ్ కలపడం వల్ల మత్తు వచ్చి నాడి వ్యవస్థ మీద ఎఫెక్ట్ చూపుతుంది, అది బానిస గా మారి తాగి తాగి చనిపోతారు.దీని వల్ల కుటుంబం చిన్న బిన్నం అవుతుంది. కావున ఎవరైనా ఎక్కడైనా కల్లు లో అల్ఫాజోలం మరియు డైజోఫార్మ్ వాటికి సంబంధించి తెలిసిన మరియు ఎవరైన గంజాయి అమ్మినా, సాగు చేసిన వాటి వివరాలను కూడా పోలీస్ వారికి తెలుపాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ కు 8712671111 కు సమాచారం ఇవ్వాలని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు

# నిరుపేద కుటుంబానికి ఎన్నారై ఆర్థిక సహాయం



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల్ నల్లవాగు గ్రామానికి చెందిన నిరుపేద చాకలి హనుమాన్లు తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని మార్డి గ్రామానికి చెందిన ఎన్నారై జహీరాబాద్ స్వతంత్ర అభ్యర్థి గుర్రపు మచ్చేందర్ శుక్రవారం 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు ఆపదలో ఉన్నతలను ఆదుకున్న గుర్రపు మచ్చులు తెలుపు చాకలి అనిమల్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు వారి వెంట గుర్రప్ప అంజయ్య హనుమాన్లు మహేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# దేవుడి పేరుతో.. పిఎం మోదీ రాజకీయం

- 400 సీట్లు సాధిస్తుందని ప్రజల్లో భ్రమలు
- గ్రౌండ్ లెవెల్ లో పడిపోయిన బిజెపి గ్రాఫ్
- ఎంపీ ఎన్నికలతో బిజెపి పూర్తిగా పతనం
- అభ్యర్థి నీలం మధును
- భారీ మెజార్టీతో గెలిపించాలి







సిద్దిపేట్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంటు ఎన్నికలలో బిజెపి 400 సీట్లు సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలు భ్రమను కలిగిస్తున్నారని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ కొండా సురేఖ అన్నారు. రాముడి పేరు చెప్పి రాజకీయం చేస్తున్నారని ఆమె విమర్శించారు. గజ్వేల్ లోని శోభ గార్డెన్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశం నియోజకవర్గ ఇన్చార్జి నర్సారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... తెలంగాణలో అయితే బీజేపీ గ్రౌండ్ లెవెల్ లో పూర్తిగా పడిపోయిందని, ఈ ఎన్నికలలో పూర్తిగా పతనం అవడం ఖాయమని పేర్కొన్నారు. పేదలకు మోదీ ఏమీ చేయలేదని, అంబానీ, ఆదానీలకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. బిజెపి అభ్యర్థి ఏం అభివృద్ధి చేశాడో? చెప్పాలని ఆమె ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల రూపాయల అవినీతి చేసిందని, ఇంకా అనే అక్రమాలు, దోపిడీలకు పాల్పడిందన్నారు. సోషల్ మీడియా వేదికగా అవినీతి, అక్రమాలు వెలుగు చూశాయని, తద్వారానే బిఆర్ఎస్ ప్రజలు గద్దె దించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అలాగే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమానికి అమలు చేయబోయే వాటిపైన కూడా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని కార్యకర్తలకు సూచించారు. సేవ చేయాలన్న తపనతో రాజకీయాల్లోకి వచ్చిన ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజును గెలిపించి పార్లమెంట్లోకి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి సురేఖ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మామ, అల్లుళ్లను ఇంటికి పంపించడం ఖాయం.మైనంపల్లి హనుమంత్ రావు మామ, అల్లుళ్ళను నూటికి నూరు శాతం ఇంటికి పంపించడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావులను ఉద్దేశించి అన్నారు. కెసిఆర్ ను చింతమడకకు, హరీష్ రావును తోటపల్లికి పంపడమే లక్ష్యమన్నారు. తన ప్రధాన టార్గెట్ గజ్వేల్, సిద్దిపేటలో వాళ్లను ఓడించడమేనని పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ ఉండాల్సిన అవసరం ఉందని, బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.మెదక్ ఎంపీ సీటుపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి సోనియాగాంధీకి గిఫ్ట్ ఇవ్వాలని తెలంగాణ ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనేక నిర్బంధాలను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. నిద్రపోకుండా నీలం మధును గెలిపించుకొని ఆయనను పార్లమెంటుకు పంపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రమోద్, గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి నర్సారెడ్డి, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, ఒంటేరు నరేందర్ రెడ్డి, కేశిరెడ్డి రవీందర్ రెడ్డి, రాగుల రాజు, తాడూరి వెంకట్రామిరెడ్డి,హనుమంత్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పెద్దమ్మ తల్లి

## ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: రాంపూర్ గ్రామ శివారులో నిర్మితమైన శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ పున:ప్రతిష్ఠాప మహోత్సవ కార్యక్రమం మూడు రోజుల పాటు కొనసాగుతుందని ఆలయ కమిటీ తెలిపింది. శనివారం ఉదయం 9గంటల నుంచి స్వస్తివాచనంతో పూజా కార్యక్రమాలు కొనసాగుతాయి. ఆదివారం కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సోమవారం విగ్రహప్రతిష్ఠ, ధ్వజ, శిఖర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కార్యక్రమాలు కొనసాగుతాయి. మూడు రోజుల పాటు సాగే ఈ మహోత్సవంలో రాజకీయ ప్రముఖులు పాల్గొనసున్నట్లు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# నర్సంపల్లి గ్రామంలో ఘనంగా

## ముగిసిన బొడ్రాయి ప్రతిష్ట ఉత్సవాలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం నర్సంపల్లి గ్రామంలో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ట ఉత్సవాలు ఘనంగా శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి, పురోహితులు దత్తు శర్మ వినయ్శర్మల ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు బొడ్రాయి ప్రతిష్ట ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి ఇందులో భాగంగా శుక్రవారం బొడ్రాయి ప్రాణ ప్రతిష్ట జరిగింది. నేత్రోన్మిలన, దిగ్బలి, పూర్ణాహుతి, కలశోద్వాసన, కుంభ దృష్టి, వేదాశీర్వచనం, అన్నదానం తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. బొడ్రాయి ప్రాణ ప్రతిష్ట ఉత్సవాల్లో భారీ ఎత్తున మహిళలు గ్రామస్తులతోపాటు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజన తండాల కు చెందిన గిరిజనలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో సమీప గ్రామాల నుంచి కూడా ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా పెద్ద ఎత్తున కొనసాగింది. ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో తాజా మాజీ సర్పంచ్ కత్తుల సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి.

# ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**-ఫ్యాక్టరీ నిర్మించొద్దంటూ గ్రామస్తుల ఆందోళన -పోలీస్ పహారాలో నిర్మాణ పనులకు శంకుస్థాపన.**



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని పోతారం, నరసింహులపల్లి గ్రామ శివారులో నిర్మించనున్న ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శుక్రవారం కంపెనీ యజమాన్యం శంకుస్థాపన చేశారు.విషయం తెలుసుకున్న నరసింహులపల్లి గ్రామస్తులు ఫ్యాక్టరీ నిర్మాణ పనులు చేపట్టొద్దని నిరసన చేపట్టగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.దీంతో కొద్దిసేపు గ్రామస్తులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది దీంతో కంపెని యజమాన్యం,జిల్లా పోలీసు అధికారులు గ్రామస్తులతో కంపెనీ యొక్క విధివిధానాలను,కాలుష్య నివారణకు చేపట్టే చర్యలను వారికి వివరించారు.గ్రామస్తులకు ఫ్యాక్టరీ వల్ల కలిగే పర్యావరణ కాలుష్యంపై ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు ఇతర ప్రాంతాల్లోని ఉన్న ఇథనాల్ ఫ్యాక్టరీలను సందర్శించాలని యాజమాన్యం వారు కోరగా గ్రామస్తులు తమకు ఫ్యాక్టరీ రసాయనాల వల్ల,వాటి నుండి వెలువడే కాలుష్యం వల్ల ప్రజలకు హాని ఉన్నట్లయితే ఫ్యాక్టరీ నిర్మాణ పనులను విరమించుకోవాలని లేదంటే ఆందోళనలు చేపట్టి నిర్మాణ పనులను అడ్డుకుంటామన్నారు.

గ్రామస్తుల సహకారంతోనే వారి నిర్ణయం మేరకే ఫ్యాక్టరీ నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గువ్వ రాజు గారి సోదరుడి వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో రాయికోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బస్వరాజ్ పటేల్ , మాజీ సర్పంచ్ సంగమేశ్వర్ పటేల్ , సంగమేశ్వర్ పాటిల్,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతు తెలిపిన ముదిరాజ్ సంఘం సభ్యులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తెలంగాణ ముదిరాజ్ సంఘం ఎల్లమ్మబండ సభ్యులు మద్దతు తెలిపారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ముదిరాజ్ సంఘం కార్యవర్గ సభ్యులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు సంపూర్ణ మద్దతు తెలియచేస్తూ ఏకగ్రీవ తీర్మానం పత్రం ను గౌరవ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గారికి వివేకానంద నగర్ లోని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు కాసాని జ్ఞానేశ్వర్ గారికే ఉంటుంది అని అన్నారు. మా ముదిరాజ్ ల ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ కు అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం అని అన్నారు. బీసీల ఐక్యత ను చాటుదాం అని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి కానుకగా ఇస్తాం అని ముక్తకంఠంతో పిలువునిచ్చారు. మేము అంతా ఐక్యం గా ఉండి బీఆర్ఎస్ పార్టీ విధివిధానాలకు కట్టుబడి ఉంటాం అని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలువు కోసం కృషి చేస్తాం అని అన్నారు. నిత్యం అందుబాటులో ఉండి ,మాకు ఎల్లవేళలో అందుబాటులో ఉండి మాకు అన్ని విధాలుగా అండగా ఉంటారు అని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని చెప్పారు. అనేక అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేవిధంగా కృషి చేశారని ,మంచి మనసున్న వ్యక్తి ఆరెకపూడి గాంధీ నేతృత్వంలో ఎంపీ అభ్యర్థి ని కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించు కుంటాం అని ముదిరాజ్ సంఘం నాయకులు ముక్తకంఠంతో తెలియచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని అన్నారు. ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని అన్నారు. కేసీఆర్ ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఏప్రిల్ 13 న చేవెళ్ల లో జరిగే కేసీఆర్ భారీ బహిరంగ సభను సమిష్టి కృషితో విజయవంత చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట బాల్ రాజు, తెలంగాణ ముదిరాజ్ సంఘం ఎల్లమ్మబండ సలహాదారుడు చిన్నోళ్ల శ్రీనివాస్ ,అధ్యక్షులు కనకయ్య ,జనరల్ సెక్రటరీ సత్యనారాయణ , రాములు ,నర్సింహ ,జంపయ్య, వెంకటేష్, రమణ, మల్లేష్, రామచందర్, రాముడు, హన్మంత్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## నిర్మాణదారుల ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణదారుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటుంది అని – నేరేడ్కో వైస్ ప్రెసిడెంట్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. నేరేడ్కో తెలంగాణ కొత్త కార్యవర్గ సమావేశం బంజారాహిల్స్ లోని నేరేడ్కో కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు మేకల విజయసాయి, జనరల్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి కొప్పుల, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ కాళీ ప్రసాద్, లయన్ డా. వై.కిరణ్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వరరావు, డబ్ల్యూ జెడ్ బి ఏ జనరల్ సెక్రటరీ కే.వి.ప్రసాదరావు కొత్త కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కొత్త కమిటీలో నేరేడ్కో వైస్ ప్రెసిడెంట్ గా వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఫౌండర్, అడ్వైసర్ సత్యం శ్రీరంగం నియమించినందుకు సంతోషంగా ఉందన్నారు. నిర్మాణదారుల ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణదారులకు అండగా ఉంటుందని అన్నారు. ధరణి వల్ల నిర్మాణదారులు ఇబ్బంది పడుతున్నారని, ఆ ధరణి సమస్యలు నాలా సమస్యలు పరిష్కరించే



విధంగా, నిర్మాణదారులకు అనుమతులు త్వరితగతిన వచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## అభ్యర్థుల గెలుపుకోసం అహర్నిశలు శ్రమిస్తున్నాం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : టిఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో క్షణం తీరిక లేకుండా ఉరుకులు పరుగులతో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని, ఆయా డివిజన్లలో పార్టీ పరిస్థితి, అభ్యర్థుల బలాబలాలు, ఓటర్ల అవసరాలు, ప్రజల అభిప్రాయాలు, సామాజిక వర్గాలు, కుల సమీకరణాలు ఇలా ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకుంటూ అభ్యర్థుల గెలుపుకోసం పార్టీ శ్రేణులంతా సమిష్టి కృషితో అహర్నిశలు శ్రమిస్తున్నారని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ లు ప్రవీణ్ కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరిన ప్రజలు

దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రజల తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## మే 29, 30 లలో బాల సాహిత్య సమ్మేళనం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో మే 29,30 తేదీల్లో హైదరాబాదులో బాల సాహిత్య సమ్మేళనం – 2024 జరుగుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పాఠశాల విద్యార్థులు, తెలుగు ఉపాధ్యాయులు, బాల సాహితీవేత్తలు, బాలల కోసం రచనలు చేస్తున్నవారు పాల్గొంటారని పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో తెలుగు భాషావికాసం, బడి పిల్లల్లో రచనా భిరుచి పెంపొందించడం, పత్రికల్లో బాలల రచనలకు ప్రచురణావకాశాలు, కథలు చెప్పడంలో మెలకువలు, సంగీతం, నృత్యం,నాటకం, చిత్రలేఖనం,శిల్పం వంటి లలిత కళల పైన ప్రాథమిక అవగాహన మొదలైన సదస్సులు, గోష్టులు జరుగుతాయని తెలిపారు. ప్రతినిధులుగా పాల్గొనదలిచేవారు ఈనెల 30వ తేదీలోగా 960 3727 234 వాట్సాప్ నెంబర్ కు వివరాలు పంపి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. శాంతా వసంతా ట్రస్టు వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ కే. ఐ వరప్రసాదరెడ్డి వారి మాతృమూర్తి శాంతమ్మ గారి సంస్మరణార్థం గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమాల నిర్వహణకు ఆర్థిక సౌజన్యం అందిస్తున్నారని శివారెడ్డి, చెన్నయ్య వివరించారు.

## ప్రజల మధ్య ఏకత్వాన్ని పెంచేందుకు పండుగ వేడుకలు దోహదం చేస్తాయి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : భిన్నత్వ సమాహారంలో ప్రజల మధ్య ఏకత్వాన్ని పెంచేందుకు పండుగ వేడుకలు దోహదం చేస్తాయని, ప్రతీ పండుగ ఉత్సవాల్లో అన్ని వర్గాలు పాలుపంచుకుని సామరస్య వాతావరణాన్ని ద్విగుణీకృతం చేయాలనీ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కోరారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. మరొక మారు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమ్మారెడ్డిని కలిసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆల్విన్ కాలనీ ఫేస్ 2 వెల్ఫేర్ అసోసియేషన్ అడ్వైజర్ సమ్మారెడ్డి, ప్రెసిడెంట్ కృష్ణారావు, జనరల్ సెక్రటరీ కట్టా శ్రీనివాస్ లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.




శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజు నగర్ కాలనీ లో పి ఎం జె జ్యువెలర్ షాప్ లో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్, రవి ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# నేడు గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో శ్రీమాతా వైష్ణో దేవి విశాల్ జాగరణ్ కార్యక్రమం

## జాగరణ్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేపట్టిన మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చైత్ర నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఏటా మాతా వైష్ణో దేవి విశాల్ జాగరణ్ మండల్‌వారు నగరంలో భారీ ఏత్తున మాతా జాగరణ్ వేడుకలను నిర్వహిస్తుందని,ఈసారికూడ భారీ ఏత్తున ఈనెల 13వ తేదిన సాయంత్రం గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో 21వ వార్షికోత్సవ మా వైష్టో దేవి మాతా జాగరణ్‌ను నిర్వహించేందుకు గ్రౌండ్స్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జాగరణ్ మండల్ హైదరాబాద్ కోర్ కమిటీ సభ్యులు అంజనికుమార్ అగర్వాల్,రాకేష్ నర్సింగ్ పురియా, సంజయ్ అగర్వాల్,ధీరజ్ అగర్వాల్, రాంకిషన అగర్వాల్, మనీష్ అగర్వాల్, పురుషోత్తం అగర్వాల్,ముఖేష్ అగర్వాల్, రాకేష్ జలాన్,ప్రవీణ్ నవీందర్,సూర్యకమల్ గుప్తా,అంజాన్ సరావుగిలు తెలిపారు. గురువారం గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రత్యేకంగా భూమి పూజ,ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దైవిక రక్షణను,కుటుంబాలకు ఆశీర్వాదంకోసం,పురాతన సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా ప్రేమ,కరుణ,భక్తి,ధర్మంవంటి విలువల ప్రచారంకోసం గత 20 సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో మాతా వైష్ణోదేవి విశాల్ జాగరణ్ మండల్ పెద్ద ఏత్తున జాగరణ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వారు చెప్పారు. ఈనెల 13వ తేదిన సాయంత్రం ఏడు గంటలకు జమ్ము కట్రాలోని మా వైష్ణోదేవి మాతా దేవాలయం ప్రధాన పూజారి బ్రహ్మీహిన్ అమీర్‌చంద్‌జీ పూజారి ఆశీస్సులతో ప్రస్తుత ప్రధాన పూజారి లోకేష్‌జీ పూజారి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి,మాతా వైష్ణోదేవి విశాల్ జాగరణ్‌ను ప్రారంభిస్తారని వారు చెప్పారు. మాతా కా జాగరణ్ ఆనేది ప్రధానంగా భక్తితో కూడిన కార్యక్రమంఅని,ఇందులో ప్రముఖ భక్తి గీతాల గాయనీ,గాయకులు రాజస్తాన్‌నుంచి ప్రకాష్ మాలి,ఢిల్లీనుంచి కరిష్మా శర్మ,మీనాక్షి శర్మ,హైదరాబాద్‌నుంచి మురారి దహిమ తదితరులు ఆరాధనలో భాగంగా భజనలు,భక్తి పాటలు ఆలపిస్తారని వారు తెలిపారు. ఈ జాగరణ్ కార్యక్రమంలో సుమారు 20వేల మంది భక్తులు పాల్గొంటారని,భక్తులందరికి ఉచిత ప్రవేశంతోపాటు ఫలహారాలు,రాత్రి భోజనంకూడ అందిస్తామన్నారు. జమ్ములోని మా వైష్ణోదేవి మాతా ఆలయంనుంచి తీసుకువచ్చిన ప్రత్యేక ప్రసాదం,ఖజానా నాణ్యాలను జాగరణ్‌కు విచ్చేసిన భక్తులకు ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ జాగరణ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి,రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌రావు, ఏమ్మెల్యేలు టి. రాజాసింగ్,తలసాని శ్రీనివాస్ యాదవ్,పద్మారావు గౌడ్,ఏమ్మెల్యే మైనంపల్లి రోహిత్,బి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కె. మాధవి లతా తదితరులు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. సమాజంలో పండు వాతావరణానికి మాతా కా జాగరణ్ ఎంతో దోహదం చేస్తుందని, సంతోషకరమైన భజన,భక్తి గీతాలు,రంగు రంగుల ఆలకంరణలు,సామూహిక వేడుకలు భక్తిపారవశ్యంలో ముంచేత్తుతాయని,ఈ పవిత్రమైన అవకాశాన్ని భక్తులందరు సద్వినియోగం చేసుకుని మాతా జాగరణ్ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రుకు కావాలని వారు కోరారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృాఎద్ధి పథకాలను, పార్టీ కార్యక్రమాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను వారి నివాసంలో అలాగే టీపీసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డిని వారి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, ఎన్ఎంసీ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, తలారి సాయి ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, శ్రీ హర్ష ఆమంచి, మురిగేశ్, ఉదయ్, సురేంద్ర కుమార్ యాదవ్, ఆయా డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర, శివ వీరాంజనేయ స్వామి దేవస్థానం 20వ వార్షికోత్సవ పూజలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132- జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర శివ వీరాంజనేయ స్వామి దేవస్థానం 20వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఆ అన్నపూర్ణ విశ్వనాథ స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, ఆలయ కమిటీ సభ్యులు జయరాం రెడ్డి, కృాఎష్ణారావు, రాఘవేందర్ రావు, బీరప్ప, శ్రావణ్ కుమార్, మహిపాల్ రెడ్డి, ఆంజనేయులు, దేవేందర్, స్థానిక నాయకులు కాలే నాగేష్, కాలే గణేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు ముజీబ్‌హుస్సేనీకి రంజాన్ పండుగ శుభకాంక్షలు తెలిపిన యూనియన్ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం బంజారహిల్స్‌లోని టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీని,జిల్లా యూని యన్ నేతలు కె.ఆర్.రాజ్‌కుమార్, కె.శ్రీనివాస్, వైదిక్,బి. శంకర్,హరిబాబు, శివకుమార్, శేఖర్,స్కూల్ ఏడ్యుకేషన యూనిట్ తరపున ప్రియదేవ్ ఠాకూర్, సుదర్శన్,శ్రీనివాస్ బాబు, మహ్మద్, అక్రమ్‌లు ప్రత్యేకంగా బంజారహిల్స్‌లోని ముజీబ్‌హుస్సేనీ నివాసా నికివెళ్ళి పుష్పగుచ్ఛం అందజేసి రంజాన్ పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

# ఎల్‌ఓసి లెటర్ అందజేత



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్. డివిజన్ కు చెందిన మరియా జోసఫ్ కు మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వార మంజూరైన ఎల్ఓసీ లెటర్‌ను స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి చేతుల మీదుగా శక్రవారం లబ్ధిదారుల కుటుంబానికి అంజేశారు. ఈ సందర్భంగా సీఎన్.రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎల్లప్పుడు ప్రజల సంక్షేమానికి చేపట్టాల్సిన చర్యలు అలాగే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన సంస్కరణలపై దృష్టి సారించారు. రాబోవు రోజులలో రాష్ట్ర అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం చూడబోతున్నామని తెలిపారు. రహ్మత్‌నగర్‌లోని సీఎన్.రెడ్డి కార్యాల యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థికసాయం అందజేసిన రామకృష్ణ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్ నగర్ కి చెందిన వెంకట చారి (52) అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కుమారుడు యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ రెడ్డి, వంశీగౌడ్, అర్వరవి తదితరులు పాల్గొన్నారు.

# ఈస్ట్ జోన్ డి.సి.పి. రావుల గిరిధర్‌ను కలిసిన రిధేష్ జాగిర్దార్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః రాబోవు శ్రీరామ నవమి ఊరేగింపు,మహావీర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఫైట్ ఫర్ రైట్ చీఫ్ కన్వీనర్ రిధేష్ జాగిర్దార్,ప్రవీణ్ పాండ్య,హనుమాన్ వ్యాయామశాల స్కూల్ సెక్రెటరి చిట్టిబాబులు ప్రత్యేకంగా ఈస్ట్ జోన్ డి.సి.పి. రావుల గిరిధర్,సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి. ఏ. శంకర్‌లనుకల్సి ఏర్పాట్ల గురించి వివరించారు.

# కన్వీనర్, కో కన్వీనర్లకు శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి , కో కన్వీనర్లు గా పద్మయ్య, ప్రసన్న కుమారీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నెరవేర్చలేని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- కాంగ్రెస్ కు ప్రజలు ఓట్లు వేసే పరిస్థితి లేదు
- మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపు




కొండపాక మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నెరవేర్చని హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ప్రజలు చాలా విసుగు చెందారని పాలనలో పూర్తిగా విఫలమైందని ప్రముఖ న్యాయవాది నాచారం లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని ఉమ్మడి కొండపాక మండల జర్నలిస్టుల సంఘ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో కొట్టాల యాదగిరి మాట్లాడుతూ... తెలంగాణ బలం.. తెలంగాణ గళం ను పార్లమెంటులో బలంగా వినిపించాలంటే వెంకట్రాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసత్యపు హామీలతో గద్దెనెక్కిందనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలు గడుస్తున్నా ఇచ్చిన 6 గ్యారంటీలను హామీలను అమలు చేయడం లేదని అన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి ఓట్లు వేయించుకొని తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ, పెన్షన్లు , మహిళా భరోసా కింద మహిళలకు 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందన్నారు. ఆడబిడ్డల పెండ్లిలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెళ్లి చేసుకున్న ఆడబిడ్డల కుటుంబాలను, కౌలు రైతుకు పెట్టుబడి సాయం కింద 12000 రూపాయలు ఇస్తామని కౌలు రైతులను, నిరుద్యోగ భృతి కింద చదువుకున్న నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతి ఇవ్వకుండా చదువుకున్న యువతీ యువకులను, వానాకాలం పంటలకు 500 బోనస్ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. ఈసారి వడ్లను క్వింటాలుకు 2660 రూపాయలు చెల్లించి ఎకరానికి 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు.రైతులకు కాళేశ్వరం కొండ పోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ లాంటి ఎన్నో రకాల ప్రాజెక్టుల నిర్మాణం చేసి మండు టెండల్లో సైతం ప్రతి మడికి సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ గారిదినీ అన్నారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రైతుబంధు రైతు బీమా 24 గంటల ఉచిత కరెంటు, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ పంటలను కొనుగోలు చేయడం నాణ్యమైన విత్తనాలను ఎరువులను సకాలంలో సరఫరా చేయడం లాంటి ఎన్నో రకాల ప్రోత్సహకాలను రైతులకు అందించి రైతును రాజుగా మార్చేందుకు గొప్ప ప్రయత్నం బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ పాలనలోనే జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ప్రణాళికలు లేకుండా అమలు చేస్తున్న విధానాలతో తెలంగాణ రాష్ట్రంలో కరువు తాండవిస్తుందన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయలేకపోవడంతో రైతుల కరెంటు మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు. టిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ సభ్యుడు వెంకట్రాం రెడ్డి కలెక్టర్గా ఎన్నో సేవలు అందించిన మెదక్ జిల్లాలో రంగనాయక సాగర్, కొండపోచమ్మ, మల్లన్న సాగర్ వంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల ఏర్పాటు కోసం కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ముదిరాజ్ సంఘం కొండపాక మండల అధ్యక్షుడు జీర్ర రాజు ముదిరాజ్ ఉపాధ్యక్షుడు, చెంది మల్లికార్జున్ ముదిరాజ్, యువజన సంఘం మండల అధ్యక్షుడు సున్నం భాస్కర్ ముదిరాజ్, చింతల భాస్కర్ ముదిరాజ్, శిన్నెల్లి ఆంజనేయులు ముదిరాజ్, చింతల యాదగిరి ముదిరాజ్, స్వామి, నాగరాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

# నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన యువకులు



కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 50 మంది వివిధ పార్టీలకు చెందిన యువకులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నరసారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు దుద్దెడ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది శ్రీకాంత్ గౌడ్ తో పాటు బ్రహ్మచారి చింతల స్వామి చరణ్ రామకృష్ణ సందీప్ సంతోష్ రాజు మహేష్ విజయ్ ప్రభాకర్ సంతోష్ చిరంజీవి నందు శివ అఖిల్ ప్రభాకర్ రమేష్ లకు నరసారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్న ఆరు గ్యారంటీలు ఎంతో ఉపయోగపడుతున్నాయని ఇలాంటి పథకాలు పార్టీ అభివృద్ధికి తోడ్పడతాయన్నారు పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు పార్టీ మనుగడ కోసం కార్యకర్తలు అందరూ సైనికుల పని చేయాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు లింగారావు జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరం నరేందర్ శ్రీను మల్లికార్జున్ కనకారావు సతీష్ సూరి తదితరులు పాల్గొన్నారు

# బిజెపితోనే సుస్థిర దేశాభివృద్ధి సాధ్యం

## జహీరాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్




పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ ఆధ్వర్యంలో చిలపల్లి కొత్తపేట గ్రామాలకు చెందిన 60 మంది పైగా యువకులు బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో 400కు పైగా పార్లమెంట్ స్థానాలను గెలుచుకొని మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.. గ్రామాలలో బూత్ స్థాయి వరకు ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు నాయకులు వివరించాలన్నారు.. యువకులు మహిళలు అన్ని వర్గాల ప్రజలు. బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారు అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రీశైలం.. ప్రవీణ్ శ్రీకాంత్ భాస్కర్ రెడ్డి సురేందర్ రెడ్డి సాయి రెడ్డి బాబు నాయక్ మన్నెచందర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ నగదుతో పాటు పిడిఎస్ రైస్‌ను సీజ్ చేసిన పోలీసులు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా సిఐలు, ఎస్ఐలు సిబ్బంది, కేంద్ర బలగాలతో శుక్రవారం రోజున ఉదయం 5 గంటలనుండి 7 గంటలవరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వాహనాల తనిఖీ లో బాగంగా వివిధ పోలీస్ స్టేషన్ ల పరిదిలో భారీ నగదు తో పాటు పి డి ఎస్ రైస్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిపి అనూరాధ మాట్లాడుతూ వంటి మామిడి చెక్ పోస్ట్ వద్ద 1,50,000 వేలు, గౌరారం పోలిస్ స్టేషన్ ఎదురుగా 76,640 ,ముస్త్యాల చెక్ పోస్ట్ వద్ద 1,60,000 , రాజగోపాల్ పేట పోలిస్ స్టేషన్ ఎదురుగా 1,10,000 , హబ్సిపూర్ లీ రోడ్డు లో 83,000 , ధర్మారం లీ రోడ్డు లో 10 క్వింటాళ్ల పీ డి ఎస్ రైస్ సీజ్ చేసినట్లు తెలిపారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణ గురించి, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల కంటే ఎక్కువ డబ్బులు వెంట తీసుకుని వెళ్లకూడదని సూచించారు. ఎవరైనా అత్యవసరంగా డబ్బులు తీసుకొని వెళితే సంబంధిత ఆధారాలు తప్పకుండా వెంబడి ఉంచుకోవాలని సూచించారు. వాహనాల తనిఖీ నిర్వహించేటప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహనదారులు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ఓటర్లను ప్రభావితం చేయకుండా డబ్బులు, ఇతర గిఫ్ట్ ఆర్టికల్స్, లిక్కర్ అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పై వాహనాల తనిఖీలలో ఎలాంటి ఆధారాలు లేకుండా 50 వేలకు మించి తీసుకు వెళుతున్న డబ్బులను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిని గెలిపించాలి



మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపుకు కృషి చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం దూల్మిట్ట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో దూల్మిట్ట జాలపల్లి గ్రామాల సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికలు దేశ భవిష్యత్తును మార్చే విషయంలో కీలకం కానున్నాయన్నారు. అవినీతిపరులు, మతోన్మాదులు దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు అప్పగించి ప్రజలపై అనేక భారాలు మోపుతున్న బిజెపిని ఓడించాలని నిత్యం ప్రజా సమస్యలే అజెండాగా రైతులు కార్మికులు పేద ప్రజల అభ్యున్నతికై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థికి ఓటు వేసి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పోతిరెడ్డి రాజు, సత్యనారాయణ, మల్లయ్య, చొప్పరి ప్రసాద్, రాములు, స్వామి, శ్రీనివాస్, బాలయ్య, బుచ్చయ్య, వెంకట్ రెడ్డి, కనకయ్య ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపీఐ నేతలు



చేర్యాల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు సోదరి భాగ్యలక్ష్మి-నర్సింహా యాదవ్ ల నిచ్చితార్థ వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలోని శివ ప్రసన్న గార్డెన్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నూతన కాబోయే వధూవరులను సీపీఐ నాయకులు ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గూడూరు బాలరాజు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, సీపీఐ మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్ రెడ్డి, అందె బాబు, సిద్దిరాం భద్రయ్య లు ఉన్నారు.